# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
# వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం
# వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్
# రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది:02.08.2020(ఆదివారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXXI/60/2020 తేది:28.07.2020

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 28-37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-28 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 30-38 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.

**వరి**

- రైతులు తెలంగాణ సోన (RNR 15048) మరియు స్వల్ప కాలిక వరి రకాల నారుమళ్ళు జూలై 31 లోపు నారు పోసుకోవాలి.
- వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారుమడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకే వారం రోజుల ముందు చల్లుకోవాలి.
- దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటను వదులుకొని తూర్పు పడమర దిశలలో వరసలను ఉండే విధంగా వరినాట్లు వేసుకోవాలి.
- వరిలో తాటాకు తెగులు (హిస్పా) ఉనికిని గమనించడమైనది. తెగులు ఉధృతి గమనిస్తు కుదురుకి 2 పురుగులు లేదా 2 ఆకుల నష్టం గమనించినట్లయితే నివారణకు, 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 24 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
  - ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా క్లోరాన్‌ట్రనిలిప్రోల్ 0.4 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత పరిస్థితులలో నేలలో తేమ లభ్యత ఉన్నందున, మొక్కజొన్నలో మోకాలు ఎత్తు దశలో పైపాటుగా ఎకరానికి 60 కిలోల యూరియా వేసుకోవాలి.

**ప్రత్తి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు, మోనోక్రోటోఫాస్ మందును మరియు నీటిని 1:4 నిష్పత్తిలో కలిపి లేత కాండంపై మెత్తని బ్రష్ తో విత్తిన 30 రోజుల పైరుకు పూయవలెను.
- ప్రస్తుత పరిస్థితులలో నేలలో తేమ లభ్యత ఉన్నందున, ప్రత్తిలో పైపాటుగా ఎకరానికి 25 కిలోల యూరియా మరియు 10 కిలోల పోటాష్ వేసుకోవాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో పెంకు పురుగు ఆశించడానికి అనుకూలం.  నివారణకు 1.25 మి.లీ. ట్రైజోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట, వంగ మరియు మిరప నారుమళ్ళు పోసుకోవాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.
- అధిక వర్షాలు మరియు ఆకాశం మేఘావృతమై ఉండడం వలన కూరగాయ పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు సోకుటకు అనుకూలం.  నివారణకు ఈ క్రింది యాజమాన్య పద్ధతులు పాటించవలెను.
  - 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి నారుమడిని పూర్తిగా తడపాలి.
  - నారుమళ్ళలో మురుగు నీటి వసతిని ఏర్పాటు చేసుకోవాలి.
  - విత్తే ముందు కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ మరియు 3 గ్రా. కాప్టాన్ చొప్పున విత్తనా శుద్ధి చేసి నారుమడిలో రసం పీల్చే పురుగులు మరియు ఆకుమచ్చ తెగుళ్ళను నివారించవచ్చును.
  - విత్తనాలను ఎత్తైన నారుమళ్ళలో 10 సెం. మీ ఎడంతో వరుసలలో విత్తుకోవలెను.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
  - కోళ్ళలో కొక్కెర తెగులు, గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 02.08.2020 (Till Sunday morning)**

**BulletinNo.XXXI/60/2020** **Dt:28.07.2020**

During the last three days heavy rains occurred at isolated places and light to moderate rains occurred at many places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 28-37$^{0}$C and 22-28$^{0}$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at many places over different parts of the state during the next five days. The maximum and minimum temperatures are likely to range between 30-38$^{0}$C and 22-27$^{0}$C respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- Drain out excess water from the fields of rainfed crops wherever heavy rainfall received.

### Rice

- Farmers are advised to complete the sowings of rice nurseries of short duration varieties and Telangana Sona (RNR 15048) by 31$^{st}$ July.
- Apply Carbofuran 3G @ 1 kg/200 sq.m. (5 cents) to rice nurseries one week before pulling nursery.
- Take up transplanting of rice in East-West direction with 20 cm alleyways at 2 m interval to minimize the incidence of BPH during the crop season.
- The incidence of Hispa is noticed in Rice. Monitor for the incidence of the pest. If 2 adults per hill or 2 damaged leaves per hill is noticed, control by spraying Profenophos @ 2 ml or Chlorpyriphos @ 2.5 ml or Quinalphos @ 2 ml per liter of water.

### Maize

- Incidence of Fall army worm (*Spodoptera Frugiperda)* is noticed in Maize crop. To control,
  - Poison baiting with Thiodicarb (mix 10kg rice bran + 2 kg jaggery + 2-3 liters of water; keep the mixture for 24 hours to ferment and add 100 g Thiodicarb just half an hour before the application in the field). The bait application should be done into the whorl of the plant.
  - Spray Emamectin benzoate @ 0.4 g or Chlorantriniliprole @ 0.4 ml per liter of water into the whorl of the plant.
- In view of available soil moisture, go for top dressing of Urea @ 60 kg per acre in maize at knee height stage.

### Cotton

- Prevailing weather conditions are congenial for the incidence of sucking pests in cotton, to control, apply Monocrotophos and water in 1:4 ratio with a soft brush on tender part of the stem for 30 days old crop.
- In view of available soil moisture, go for top dressing of Urea @ 25 kg per acre and MOP @ 10 kg per acre.

**Soybean**

- Prevailing weather conditions are congenial for incidence of Stem Girdle Beetle in Soybean. To control, spray Triazophos @ 1.25 ml per liter of water.

**Vegetables**

- If incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Take-up nursery sowing of Tomato, Brinjal and Chillies
- Take-up direct sowing of Gourds, Beans and Bhendi wherever irrigation facility is available.
- Prevailing continuous rains and cloudy weather is congenial for incidence of damping off in vegetable nurseries. To control, adopt the following measures,
  - Drench nursery bed with Copper-Oxy-Chloride @ 3 g per litre of water.
  - Provide adequate drainage.
  - Treat the seed with Imidachloprid @ 5g and Captan @ 3g per kg seed to prevent the incidence of sucking pests and leafspot disease in the nursery.
  - Raise the nursery bed and sow the seeds in a row at a distance of 10 cm.

**Cattle and buffaloes**

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET, sheep pox and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals

**Principal Scientist (Agro)& Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**